# నేను సభ్యుడనుగా ఉండగోరు సంఘం

## (2:42-47)

గత పాఠంలో, పెంతెకొస్తు దినాన 3000 మంది వాక్యాన్ని అంగీకరించి బాప్తిస్మం పొందినట్టు గుర్తించాం. క్రీస్తుతో సహవాస బాంధవ్యానికి - విశ్వాసం, బాప్తిస్మములనేవి కేవలం ప్రారంభం మాత్రమే: ఆ మీదట మనం ఆయనతో కలిసి నడవాలి. ఈ అధ్యాయంలోని చివరివచనాల్లో (42-47 వచ.) క్రీస్తునందు ఈ ''పసిబిడ్డలు'' (1 కొరింథీ. 3:1) ఆయనతో నడవడానికి ఎలా నేర్చుకొంటున్నారో చెప్పబడింది.

ఈ వచనాలను మనం చదివేటప్పుడు, క్రొత్తగా క్రైస్తవులైన వారితో కూడి ఆ సంఘం ప్రభువుకొరకు ఎలా మండుతున్నారో, ఆ సంఘపు పటాన్ని మనం చూస్తాం. ఆ సహవాసంలో నేను ఒక భాగమైయుండినట్టయితే ఎలా ఉండేదో! ఈ ఏకైక సంఘపు గుణలక్షణాలను అనేకంగా చెప్పవచ్చు: అది నేర్చుకొనే సంఘం, సహవాసంతో కూడిన సంఘం; ప్రార్థించే సంఘం; పనిచేసే సంఘం; ఎదుగుతున్న సంఘం. నేను సభ్యుడ నుగా ఉండగోరే ఈ సంఘానికి ఉన్న ఈ ఐదు గుణలక్షణాలను నొక్కి చెప్ప బోతున్నాను.

### ఆరాధించు సంఘం (2:42)

ఈ వచనం - ముందు వచనంతో బంధించే ''మరియు'' అనే పదప్రయోగంతో ప్రారంభమౌతుంది, గమనించు.[1] ఎప్పుడైతే మూడు వేలమంది బాప్తిస్మం పొందారో, వారు వెంటనే క్రొత్త క్రైస్తవులుగాను, శరీరంలోని సాటి అవయవాలుగాను పనిచేయ నారంభించారు. వారు చేసిందేమి? 42వ వచనం వారి పనియొక్క సంగ్రహ సమాచారాన్నిస్తుంది. ''వారు అపొస్తలుల బోధయందును,[2] సహవాసమందును, రొట్టె విరచుటయందును, ప్రార్థనచేయుట యందును ఎడతెగకయుండిరి''.

సంఘం స్థాపింపబడిన తోడనే, తాము నడువవలసిన పద్ధతులతో కూడిన చిన్నపుస్తకం ఒకటి వారికియ్యబడలేదు.[3] కాని, దేవుడే అపొస్తలులద్వారా, సంఘ సభ్యులు ఏది నమ్మాలి, ఎలా నడుచుకోవాలో అనే తన సందేశాన్ని తెలియజేస్తున్నారు.[4]

అపొస్తలులు, ప్రజలకు బాప్తిస్మం ఇచ్చిన తరువాత, ఆయన వారికి ఏయే సంగతులను ఆజ్ఞాపించారో, వాటిని వీరికి (క్రొత్త క్రైస్తవులకు) బోధించవలసిందిగా ప్రభువు ... ముందుగానే ఆదేశించారు (మత్తయి 28:19-20). అపొస్తలులు ఆ పనిని ఆనందంగా చేస్తున్నారు; బాప్తిస్మం పొందినవారు సంతోషంతో ఉపదేశాన్ని పొందుతున్నారు. ఈ నూతన జీవాన్ని గూర్చి, క్రొత్తగా క్రైస్తవులైన వారు నేర్చుకొనడానికి ఆసక్తులైయున్నారు. దైవవర్తమానికుల సందేశాన్ని ఆలకించడానికి వారు ఎడతెగక అప్పగించుకొన్నారు.[5] నేడు అదే వర్తమానం క్రొత్త నిబంధన రచనల్లో లభిస్తుంది.[6] దేవుని చిత్తాన్ని నేర్చు కొనడంలో, ఆది క్రైస్తవులు చూపిన ఆతురతను మనం చూపుతున్నామా? దేవుని వాక్యాన్ని చదవడంలో, పఠించడంలో భక్తి కనుపర్చుతున్నామా? దాన్ని మనం ఎడతెగక జరిగిస్తున్నామా?

''ఎడతెగక యుండిరి'' అనే మాటలు, 42వ వచనంలో చూపించబడిన ప్రతి ఒక్కదానికి వర్తిస్తాయి. తరువాత, క్రొత్తగా క్రైస్తవులైనవారు, సహవాసానికి ''తమ్మును తాము ఎడతెగక అప్పగించుకొన్నారు. సహవాసం'' అనేది ప్రత్యేకమైన గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది - " *koinonia*" అనేది ''సమిష్టిగా ఉండుట'' అనే భావం కలిగియుంది. కొన్నిసార్లు అది ''పంచుకొనుట'' అనే రూపంలో వినియోగించబడింది.[7] ఒకే భావంతో బంధింపబడిన వారిని సూచించడానికి కూడా ఈ పదం ప్రయోగింపబడుతుంది. అందువలన, మనకు దేవునితోను, క్రీస్తుతోను, పరిశుద్ధాత్మతోను,[8] యితర క్రైస్తవులతోను సహవాసమున్నట్లు మనం చదువుతాం. (1 యోహాను 1:7). *Koinonia* అనే పదం మనందరికి కలిగియున్న బాంధవ్యాన్ని సూచించడానికికూడా ఉపయోగించవచ్చు. ఈ పదం 1 కొరింథీ.10:16లో (KJV) ప్రభురాత్రి భోజనంతో చేర్చి, అనేక రూపాలుగా క్రొత్త నిబంధనలో వినియోగింపబడింది.[9] పైగా రోమా 15:26లో ఈ పదం - ''కానుకలకు'' ఉపయోగింపబడింది (2 కొరింథీ. 9:13తో దీన్ని పోల్చిచూడు). ప్రభువు భోజనంలో మనం పాలు పొందుతూ, మొదటి దినాన కానుకలను సమర్పించే టప్పుడు మన ఏక విశ్వాసం తెలియపరచబడుతుంది.[10]

*Koinonia* అనే పదం క్రొత్త నిబంధనలో తరుచుగా ఆర్థిక సహవాసానికి ఉపయోగించిన కారణాన్నిబట్టియు, 44వ వచనంలో ఆది క్రైస్తవులు తమకు కలిగిన వాటిని సమిష్టిగా ఉంచుకొన్న కారణాన్నిబట్టియు, (*koina* అనే మూలంనుండి వచ్చిన *koinonia*) ఆర్థికమైన భావనే యిక్కడ ప్రాథమికమయ్యిందని కొందరు పండితులు తలంచుతున్నారు. కొందరు తర్జుమాదారులైతే ఈ పదాన్ని ''కానుక'' అని, లేక, దానికి సమానమైన పదంగా తర్జుమాచేశారు.[11] ఈ పదప్రయోగాన్ని గూర్చి యింకా కొంత విశాలంగా ఆలోచన చేద్దాం; ఈ లోకసంబంధమైన వస్తువులను పంచుకొనడం అందులోవుంది, కాని క్రీస్తునందలి యావజ్జీవితానికి సహవాసం అనేది వర్తిస్తుంది.

The New English Bible ఈ భావాన్ని యిలా వ్యక్తపరుస్తుంది: ''వారు ఎడతెగక కలిసికొన్నారు ... ఉమ్మడి జీవితాన్ని పంచుకొనడానికి.'' మన సహక్రైస్తవులతో మన సహవాస బాంధవ్యం ఎలాగుందో; సరియైన సహవాసం మనం కలిగియుండ జూస్తున్నామో లేదో మనలను మనమే మరోసారి అడుగుకో వలసివస్తుంది. మన ఏకత్వాన్ని తెలియజేయడానికిగాను, మన సోదర సోదరీలను తెలిసికొనగోరి, మనలను మనమే ఆ పనికి అప్పగించుకొన్నామా?

మూడు, ఆది క్రైస్తవులు ''రొట్టె విరుచుటలో ఎడతెగక'' యుండటానికి తమ్ముకనుతామే అప్పగించుకొన్నారు. ''రొట్టె విరుచుట'' అనేది ప్రభురాత్రి భోజనానికి సంబంధించినదైనా అయ్యుండవచ్చు (20:7; 1 కొరింథీ. 10:16);[12] లేదా, సాధారణ భోజనానికైనా సంబంధించినదై అయ్యుండవచ్చు (2:46)[13] ఈ సందర్భం ప్రభురాత్రి భోజనాన్ని గూర్చి లూకా మాట్లాడినట్టు సూచిస్తుంది. ఆది సంఘం ప్రతివారంలో మొదటి దినాన ప్రభురాత్రి భోజనాన్ని చేయడానికి కూడినట్టు తరువాత గుర్తించబోదాం?[14] ఈ ఆచరణ వెంటనే ప్రారంభమైనట్టున్నూ, క్రీస్తునందు పసిబిడ్డలు ఈ సహవాసంలో ప్రతి ఆదివారం నమ్మకంగా పాలుపొందుతున్నట్టున్నూ విదితమైయుంది. ప్రభువుయొక్క మరణాన్ని జ్ఞాపకం చేసికొనడానికి ఎగుడు దిగుడుగా వచ్చేవారిని చూచినప్పుడు, రొట్టె విరుచుటయందు ఎడతెగక ఉండిన ఆది క్రైస్తవులయొక్క భక్తి తిరిగి వారిలో ఉజ్జీవింపబడితే బాగుండునని కోరు కుంటాను.

42వ వచనంలో చివరిగా ప్రస్తావించబడింది ప్రార్థన: ''వారు ప్రార్థన చేయుట యందు యెడతెగకయుండిరి!'' సంఘము ప్రార్థనయొక్క వాతావరణంలో ప్రారంభింపబడి, ప్రార్థన వాతావరణంలోనే కొనసాగింది. ఆది క్రైస్తవులు ప్రతిదినం ఎదుర్కొవలసివచ్చిన సవాళ్లను అనుదినం ప్రభువును ప్రార్థనలో సంధించడంద్వారా జయించుకొంటూవచ్చారు.

42వ వచనంలో నేను చూచే చర్చనీయాంశం ఆరాధన అనేది. జనులు బాప్తిస్మం పొందినది మొదలు, దేవుని ఆరాధించడానికి తమ్ముకనుతాము అప్పగించుకొన్నారు! ఇక్కడ మనకొక పాఠం ఉంది. ఆరాధన అనేది: మన సమర్పణను ప్రభువునకు వ్యక్త పరచే హృదయంలో, క్రైస్తవులుగా ఎదిగే హృదయంలో, దేవునికి నమ్మకత్వాన్ని కనుపరచే హృదయంలో ఉంది. ఇది ఐక్యమయిన ఆరాధన అనే విషయాన్ని గూడా గుర్తించాలి. క్రీస్తునందున్న సోదర సోదరీలు కలిసి ఆరాధిస్తారు. కలిసి దేవుని ఆరాధించే దానికంటే, ఒకరికొకరు సన్నిహితంగా వచ్చే దానికంటే శ్రేష్ఠమైనదేదీలేదు. పెంతెకొస్తు దినం ఆదివారం వచ్చిన కారణాన, నా ఊహ ఏమంటే - 3000 మంది బాప్తిస్మం పొందిన తరువాత, యెరూషలేములో ప్రారంభింపబడిన క్రొత్త స్థానిక సంఘం - బోధింపబడిన దేవుని వాక్యం వింటానికిని, వారి ప్రియరక్షకుని మరణాన్ని

జ్ఞాపకం చేసికొనడానికిని కూడి వచ్చారనుకుంటాను. మనం కలిసి ఆరాధించే సమయాల విషయంలో మనస్సాక్షి కలిగియుండేలా దేవుడు మనకు సహాయం చేయునుగాక!

## భక్తి గౌరవములుగల సంఘం (2:43)

పెంతెకొస్తు దినమున 3000 మంది బాప్తిస్మం పొందారని చెప్పిన తరువాత, 43 నుండి 47వరకు, లూకా ఆది సంఘాన్నిగూర్చి గోరుగీటు చిత్రాన్ని ప్రదర్శించాడు.[15] ''అప్పుడు ప్రతివానికిని భయము కలిగెను'' అని చెప్పనారంభించాడు (లేక భయముతో కూడిన మర్యాద).[16] ''మరియు అనేక మహత్కార్యములును సూచకక్రియలును అపొస్తులులద్వారా జరిగెను'' (43 వ.).[17] మాహత్కార్యాలు, సూచక క్రియలనేవి - అపొస్తులులు జరిగించిన అద్భుతాలే.[18] అపొస్తులులు సువార్త ప్రకటించవెళ్లినప్పుడు, సూచక క్రియలు వారిని వెంబడిస్తాయని ప్రభువు వారికి ముందుగానే వాగ్దానం చేశారు (మార్కు 16:17-18). ఆ వాగ్దానంయొక్క నెరవేర్పు యిక్కడ ఆరంభమయ్యింది. వారు జరిగించిన అద్భుతాలలో కొన్నింటినిగూర్చి తరువాత చదువుదాం.[19] ఏది ఏమైయున్నా, ఇది మర్యాదతోకూడిన భయాన్ని కలిగించే సమయంగా మనకు తెలుపబడింది.

## నిస్వార్ధమైన సంఘం (2:44-45)

42వ వచనంలో చెప్పబడిన సహవాసానికి నిదర్శనమైన మాదిరి 44-45 వచనాల్లో యివ్వబడింది. ''విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చరస్థిరాస్తులను అమ్మి, అందరికిని వారి వారి అక్కరల కొలది పంచిపెట్టిరి.''

ఇలాటిది లోకం ఎన్నడూ చూచియుండలేదు! సంఘంలో ఉన్నవారిలో అనేకులు ఒకరిని ఒకరు కొద్దిదినాల క్రింద ఎరుగనివారే. అనేక నాగరికతలనుండి, పూర్వగాథల నుండి వచ్చినవారే. అయినాసరే, వారు ఒకరి విషయంలో మరొకరు అక్కరగలవారై యుండ నారంభించారు; బలహీనులకు, నిస్సహాయులకు తమ ప్రత్యేక శ్రద్ధను కనుపరచారు! అవసరతలో ఉన్నవారిని ఆదుకోమని ధర్మశాస్త్రం బోధించినా, యూదులు వారిని నిర్లక్ష్యపెట్టారు. అన్యజనులైతే, తక్కువ స్థితిలో ఉన్నవారిని ఎన్నడూ లక్ష్యపెట్టలేదు. గనుక యేసు ననుసరించే వీరిని చూచి లోకం ఆశ్చర్యపోతుందంటే వింతలేదు (2:47).

44-45 వచనాలు, రేకెత్తించే, సవ్వాలుచేసే వచనాలు. అయితే అవి దుర్వినియోగం చేయబడి, దూషణపాలయ్యాయి. కొందరు వీటిని ''క్రైస్తవ కమ్యూనిజం'' అని పిలిచారు. మనుష్యులు భ్రమతోకూడిన సమాజాలను స్థాపించాలని పూను

కొన్నవారు,[20] వారి ప్రయాసలను సమర్థించుకొనడానికి ఈ వచనాలను ఉపయోగించుకొన్నారు. మతాచార నాయకులు, ఆస్తులను అమ్మి వారికి యిచ్చేలా తమ అనుచరులను బలవంతపెట్టారు. లూకా యిక్కడ మనకు ఏమి చెప్పుతున్నాడో, ఏమి చెప్పడంలేదో మనం గ్రహించాలి.

మొదట, సంఘంలోని ప్రతి సభ్యుడు వెంటనే వెళ్లి, తనకు కలిగిన దానినంతటిని అమ్మి, సమిష్టి ధనంగా దాన్ని పెట్టారని లూకా అనడంలేదు. ''తమకు కలిగిన దంతయు సమిష్టిగా ఉంచుకొనిరి'' అనగానే, మనం అలా భావించే అవకాశముంది.[21] 45వ వచనాన్ని NASB ఎలా వ్యక్తం చేస్తుందో మరోసారి చూడు: ''తమ ఆస్తులను, కలిగినవాటిని అమ్మనారంభించి, ... వాటిని పంచుకొనుచుండిరి ...''[22] తరువాత 46వ వచనాన్ని గమనించు: అనుదినము సంఘ సభ్యులు ''యింటింట'' ''రొట్టె విరచుచుండిరి.'' క్రైస్తవులందరు వెంటనే తమ ఇండ్లన్నీ అమ్మియుంటే, ఎవరి యిండ్లలో వారు కూడుకొంటున్నారు? 4-5 అధ్యాయాల్లో తమ ఆస్తులను అమ్మే కార్యక్రమం యింకా కొనసాగుతున్నట్టుంది. అటుపిమ్మట మరికొంత కాలానికి, యెరూషలేములో మరియయొక్క యింటిలో ప్రార్థనకు కూడినట్టున్నారు (12:12). ఆమె యింకా తన యింటిని తనకే ఉంచుకొనియుంది. యెరూషలేములోని ప్రతిక్రైస్తవుడు తనకు కలిగినదంతా వెంటనే అమ్మి, వాటి వెల తెచ్చి సమిష్టి ధనంగా చేయలేదు.

క్రైస్తవ ''సమాజంలో'' సభ్యులైయుండడానికి, తమ ఆస్తులను విరాళాలుగా యివ్వమని అపొస్తలులు కోరినట్టు లూకా చెప్పడంలేదు. అపొ. 5లో తాము అమ్మి వెలయంతా తెచ్చి అపొస్తలుల పాదాలవద్ద పెట్టినట్టు అననీయ, సప్పీరాలు నటన చేయగా, పేతురు అననీయతో ''-అననీయా, నీ భూమి వెలలో కొంతదాచుకొని పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను? అది నీయొద్దనున్నప్పుడు నీదేగదా? అమ్మిన పిమ్మట అది నీవశమైయుండలేదా? *యెందుకు ఈ సంగతి నీ హృదయములో ఉద్దేశించుకొన్నావు? నీవు మనుష్యులతో కాదు దేవునితోనే అబద్ధమాడితివని వానితో చెప్పెను*'' (5:3-4).

అంటే, ఆస్తి అమ్మకమునుపు అది వారిదే, దానితో వారు ఎలాగైనా చేసికోవచ్చు, భూమి అమ్మిన తరువాత, ఆ డబ్బు తమదైయున్నందున, దానితో వారు ఏమైనా చేసికోవచ్చు. వారి పాపం, అమ్మినదంతా తేలేదనేది కాదు; వారి పాపము -అంతా తెచ్చినట్టు నటించడమే.[23] క్రైస్తవ సహవాసంలో పాలివారైయుంటానికి ప్రతి సభ్యుడు కూడా తనకు కలిగినదంతా విరాళంగా యివ్వవలసిన అవసరత ఉన్నట్టు కనీసం ఆచూకియైనా లేదు.[24] అలాటిది లేదనడానికి చాలా సూచనలున్నాయి.

ఇతరుల సహాయార్థం తమకు కలిగినవి అమ్మడమనేది కేవలం, ఆ క్రైస్తవులయొక్క వ్యక్తిగతమైన తీర్మానాలమీద ఆధారపడింది.

క్రైస్తవులైన వెంటనే అంతా అమ్మడంగాని, లేదా వారికి కలిగినదంతా అమ్మవలసిందిగా గాని కోరబడలేదని లూకా అంటున్నట్లయితే, యింతకు లూకా చెప్పేది ఏమి? మొదటిగా, లూకా చెప్పేదేమంటే - ఆది క్రైస్తవులు ఒక ప్రత్యేకమైన సవ్వాలును ఎదుర్కోవలసివచ్చింది. ఆ నాటి నాగరిక ప్రపంచమంతటినుండి యూదులు పెంతెకొస్తు పండుగకని వచ్చారు. వారిలో చాలమంది బాప్తిస్మం పొందారు. వారందరు కాకపోయినా, ఎక్కువమంది అక్కడే నిలిచిపోయారు.[25] వారు తెచ్చుకొన్న వన్నీ అయిపోయి ఉంటాయి. యెరూషలేములో వారి వర్తకాన్ని జరిగించుకొనడానికి కూడా తక్కువ అవకాశాలే ఉన్నాయి, వారిలో ఎక్కువ మందికి ఆర్థిక సహాయం కావలసివచ్చి యుంటుంది.[26] ఇది ముందుగా ఏర్పరచుకొన్న పరిస్థితికాదు; అది అలా నెట్టు కొంటూ వచ్చింది. అంటే, కొంతమంది క్రైస్తవులుకూడి, ప్రతి ఒక్కరు తన సామర్థ్యం కొలది యివ్వడానికిని, (కొందరు) తమ అవసరతలకొలది పొందడానికిని ఏర్పరచుకొన్న పరిపూర్ణ సమాజంకాదు. యెరూషలేమునందు ఆరంభ సంవత్సరాల్లో సమకూడి వచ్చిన ఏకైక పరిస్థితి; ఆ పరిస్థితిని తరువాత కాలంలో మరెక్కడా అనుసరించలేదు. సంఘము యెరూషలేమునుండి చెదరగొట్టబడిన తరువాత, అవసరతలో ఉన్న సభ్యులకు ఆవిధంగా సహాయం చేయడమనేది మరెన్నడు జరుగలేదు.

దీనికి అర్థం ఇక్కడ మనం నేర్చుకొనే పాఠాలు ఏవీలేవని కాదు. ఈ సంభవాన్ని మనకొరకు భద్రపరచియుంచడంలో అక్కడ జరిగిన దానినుండి కొంత నేర్చుకోవాలని దేవుడు మనలను కోరుతున్నట్లు తేటపరచబడుతుంది: మన సహోదరుడు అవసరతలో ఉన్నప్పుడు.[27] మనం తనకు సహాయం చేయడానికి సిద్ధమైయుండాలి. మనం చేయవలసింది చేయడానికి మనకు కలిగిన దాన్నికూడా అమ్మడానికి సిద్ధపడియుండాలి!

తిరిగి 44వ వచనాన్ని చూడు: ''విశ్వసించినవారందరు ఏకముగాకూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి'' కలిగినదంతా ఉంచుకొన్నారంటే, వారి ఆస్తులన్నీ అమ్మివేసి, ఆ డబ్బు అంతా ఒక కుప్పగా కూడ్చారనే అర్థంకాదని గుర్తించాం. అయితే దాని భావమేమి? అది ఆదిక్రైస్తవులు కనుపరచిన స్వభావమేనని నేనంటున్నా. వారికి కలిగినదంతా తమ సొంతంకాదని, అది కేవలం దేవునికే చెందుతుందని వారు గ్రహించారు (కీర్తనలు 50:10-12); ఆయన ఆస్తికి వీరు కేవలం *గృహనిర్వాకులు (1కొరింథీ. 4:2)* మాత్రమే . క్రీస్తునందున తమ సోదర సోదరీలలో ఉమ్మడి జీవిత విధానంలో వారు ఉన్నారు గనుక (''సహవాసం''), వారి ఆస్తులు ఉమ్మడిగా ఉన్నట్టు భావించడం సహజమే. వారి ఆస్తిని అక్కరకొలది వినియోగించడానికి వారు సిద్ధపడ్డారు. వారి సహోదరులు అక్కరలో ఉన్నందున, వారి ఆస్తులు (తమ తండ్రికి చెందినవి) తమ సహోదరుల అక్కరలను తీర్చడానికి

అమ్మారు.

ఇది మనకు ఎలా వర్తిస్తుందో, 1 యోహాను 3:17లో చెప్పబడింది: ''ఈ లోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమికలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును?[28] ఈ ప్రశ్నకు జవాబు తేటగానే ఉంది: నా సహోదరునికి యథార్థమైన అవసరత ఉంది, అతనికి సహాయం చేయగల శక్తి నాకు ఉండికూడా, అతనికి సహాయం చేయకపోతే, దేవుని ప్రేమ నాయందు నిజంగానే ఉండదు! ఇతరుల అవసరతలపట్ల సునిసితంగా ఉండి, సహాయం చేయడానికి సిద్ధంగా ఉండడానికి, వ్యక్తిగతమైన త్యాగం అవసరమైనప్పుడు చేయడానికిని - దేవుడు మనకు సహాయం చేయునుగాక.[29]

## ఆనంద దాయకమైన సంఘం (2:46-47)

ఆది సంఘంయొక్క గోటిగీత పటాన్ని 46-47 వచనాలు సంపూర్తి చేస్తాయి:

> మరియు వారేకమనస్కులై[30] ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట[31] రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరివలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను[32] ఆహారము[33] పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను.

''ఒకడు రక్షింపబడాలంటే బుధవారం రాత్రి[34] రావలసినదేనా?'' అనే ప్రశ్నమీద చర్చ నేను చిన్ననాటనుండి వింటునే ఉన్నాను, ఆది క్రైస్తవులకు ఆ ప్రశ్న హాస్యాస్పదంగా ఉండేదే! అపొస్తులుల బోధకు తమ్మును తాము అర్పించుకొన్నవారు ఏకంగా కూడేదానికి చాలినంత స్థలం దేవాలయమే గనుక వారు అనుదినము దేవాలయంలో తప్పక కూడుకొంటున్నారు (2:42).[35] ఒకరి భోజనాలను ఒకరు రుచిచూస్తూ, ఒకరినొకరు బాగా ఎరిగి యుండడానికిగాను వారు యింఢ్లవద్దకూడా అనుదినం కూడుతున్నారు.[36] ఇలా చేయడం వారికి ఆనందంగానే ఉంది: ''ఆనందంతోను నిష్కపటమైన మనస్సుతో ఆహారం పుచ్చుకొంటున్నారు'' దేవుని కృపనుబట్టి వారు నరకయాతనలకు పోకుండ తప్పింపబడ్డారు. వారి హృదయాలు ఆనందంతోనిండి ఉన్నాయి, వాస్తవం దానికివేరుగా ఉండడం విడ్డూరంగా ఉండడమే ఔతుంది (వారు ఒకరి నొకరు సహించడం మాత్రమేకాదు; వారు ఒకరియెడల ఒకరు ఆనందించారు).

## సహవాసంతో కూడిన సంఘం (2:46-47)

ఆది క్రైస్తవులయొక్క సహవాసమూ, ఉత్సాహం ఎన్నడూ గుర్తింపబడకుండపోవు. ''మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైన యెడల

దీనినిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురు'' అని ప్రభువైన యేసు అన్నారు (యోహాను 13:35). 2అధ్యాయపు చివరి మాటలను చదివి ఆశ్చర్యపోనవసరంలేదు: ''ప్రజలందరివలన దయపొందినవారై... (యుండిరి). మరియు ప్రభువు రక్షణపొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను'' (2:46-47). వారు అనుదినము ఏకమనస్సుతో కూడియుండిరనేది (2:46); అనుదినము వారితో చేర్చబడిరి అనేది - కేవలం సంభవాల కలయిక మాత్రమేకాదు (2:47). క్రైస్తవులు; ప్రభువుతోను, ఒకరితో ఒకరును సజీవ సంబంధంగలవారైనప్పుడు జనులను ఆకర్షించడం జరుగుతూ ఉంటుంది.

నేడు ''సంఘాభివృద్ధి'' ఎలా జరగాలనే అంశంమీద బహిరంగవేదికలనుండి, ప్రసంగవేదికలనుండి, ముద్రణా యంత్రాల్లోనుండి లెక్కలేనన్ని మాటలు పొర్లుతున్నాయి. దేవుడు ఆనందించే సంఘాభివృద్ధి[37] జరిగించడానికి అపొ. 2:42-47లో ప్రతిధ్వనించిన మార్గాన్ని అనుసరించడంకంటే మేలైనదేదీలేదు!

## ముగింపు

అపొ. 2:42-47లో వర్ణింపబడిన సంఘంలో భాగమై యుండడం అద్భుతంగా ఉండదా? నీ తలను గట్టిగా ఆడించకముందు, మనలో ప్రతి ఒక్కరు ఏమైయుండాలో, అలాటివారమైయుంటే ఆరాధించడంలో, భక్తి గౌరవాలు కలిగియుండడంలో, స్వార్థ రహితంగా ఉండడంలో, ఆనంద దాయకంగా ఉండడంలో, సహవాసం కలిగియుండ డంలో ఆ సంఘంలో మనంకూడా భాగమై యుంటాం. బూతద్దంలో యితరులను పరీక్షించడానికిగాక, మనలను మనమే చూచుకొనడానికి సహాయకరంగా బైబిలు అద్దంలా ఉంది. ''నేను ఏ సంఘంలో సభ్యుడనై యుండగోరుతున్నానో, అలాటి క్రైస్తవుడనుగా ఉండునట్లు'' మహోన్నతుడు నాకు సహాయము చేయునుగాక.

అపొ. 2ను చదవడానికి సమీపించినప్పుడు, ''బైబిల్లోని కొన్ని అధ్యాయాలు ఎంత గొప్పవో వర్ణించగల మన శక్తిని అవి తృణీకరిస్తాయని,'' వాటిలో అపొ. 2లో ఒకటని చెప్పాను. ఈ అధ్యాయంలో ఉన్న సత్యాన్ని బయటపెట్టడానికి నేనెంతో ప్రయాసపడ్డాను, అయితే మనం దీని అంతానికి వచ్చినప్పుడు, లేఖనంలోని ప్రధానమైన భాగాలనన్నిటిని కేవలం తాకేననే ఒప్పుకొంటున్నాను. మిగిలిన జీవిత కాలమంతటిలో మేలు పొందదగిన అధ్యాయమిది.

అపొ. 2లోని పాఠాలన్నిటిలో నా ఏకైక నిరీక్షణ ఏమంటే- యేసుక్రీస్తును మీయెదుట ప్రదర్శించడమే (గలతీ. 3:1). యేసుక్రీస్తు - సిలువవేయబడి, పునరుత్థానుడై, దేవుని కుడిపార్శ్వమున ఆసీనులైయున్నారు. తరువాత ఆయనయందు విశ్వాసముంచినవారు బాప్తిస్మం పొందారు; యేసుక్రీస్తు ఆది క్రైస్తవుల

జీవితాల్లో ప్రదర్శింపబడ్డారు. మన జీవితంలో అనుదినం ప్రభువైన యేసును ఘనపరచడానికి దేవుడు మనకు సహాయం చేయునుగాక!

---

సూచనలు

[1]42 వచనం 4వ వచనంతోపాటు ఒకే పేరాలో ఉంది. అంటే, ఇది 41వ వచనంలోని ఆలోచన్ని కొనసాగిస్తుందన్నమాట. [2]**KJV**లో - అపొస్తలుల సిద్ధాంతం అని ఉంది. సిద్ధాంతమని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి ఉపదేశం లేక బోధ అని అర్థం - అది సిద్ధాంత సంబంధమైనాకావచ్చు; ఆచరణ సంబంధమైనాకావచ్చు. [3]క్రొత్త నిబంధనలోని తొలిపుస్తకం సంఘస్థాపన తరువాత కనీసం 30 సంవత్సరాల వరకు యివ్వబడలేదు. [4]అపొస్తలులు మాత్రమే బోధిస్తున్నారు: అపొస్తలులే పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందినవారనడానికి యిది మరొక రుజువైయుంది. [5]అపొస్తలుల ఉపదేశానికి తమ్మును తాము అప్పగించుకొన్నవారు, వారు చెప్పింది చేయడానికికూడా ఆసక్తి కలిగియున్నారన్న మాటే. చేయడమనేది మిగిలిన అధ్యాయమంతటిలో నొక్కిచెప్పబడింది గనుక, నేర్చుకొనడమనే దాన్ని నేను యిక్కడ నొక్కిచెప్పడం జరుగుతుంది. [6]Lewis Foster, comments on Acts, *The NIV Study Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1648. [7]గలతీ. 6:6; హెబ్రీ. 13:16 (**NASB**). దీనికి సంబంధించిన పదం - ''పాలివాడు'' అని తర్జుమా చేయబడింది (2 కొరింథీ. 8:23; ఫిలోమోను 17 (**[NASB]**). [8]1 యోహాను 1:3; 1 కొరింథీ. 1:9; 2 కొరింథీ. 13:14. [9]''పాలుపొంపుల''ను తెలపడానికి ఈ లేఖనభాగాన్ని మనం ప్రభురాత్రి భోజనంలో ఉపయోగిస్తాం (**NASB**) అయితే ఈ పదాన్ని ''పంచుకొను'' అని తర్జుమాచేస్తుంది. [10]క్రీస్తునందలి మన సహవాసాన్ని మరో రూపంగా ఎరుకచేయడానికి మామూలు భోజనంలో పాలుపొంపులు కలిగియుండటం - (అపొ. 2:46ను గమనించు). సహోదరునితో ''సహవాస విరమణ'' జరిగించినప్పుడు, అతనితో కలిసి భోజనం చేయవద్దని తెలుపబడ్డాం (1 కొరింథీ. 5:11). క్రైస్తవులు కలిసి ''సహవాస'' భోజనం చేసినప్పుడు ఈ పదాన్ని తప్పుగా ఉపయోగించలేదు. కాని కొన్ని స్థానిక సంఘాల్లో కేవలం అలాటి సందర్భాలనే ''సహవాసం'' అని ఉపయోగించడం తప్పౌతుంది.

[11]Living Oracles translation, The Twentieth Century New Testament. [12]ప్రభురాత్రి భోజనాన్ని "రొట్టెవిరుచుట'' - అన్నకారణాన, కొందరు - రొట్టెమాత్రం అందరికి పంచాలి (ద్రాక్షారసం మాత్రం యాజకులు త్రాగాలి) అని అన్నారు. అయితే "రొట్టె'' ప్రభురాత్రి భోజనంలో ఒక భాగం మాత్రమే, అదే అంతేనని వారు నిరూపించలేరు. పులియని రొట్టెలోను, ద్రాక్షారసంలోను మనం పాలుపొందాలని ప్రభువైన యేసు ఆజ్ఞాపించారు (1 కొరింథీ. 11:23-26). [13]వినడం, ప్రార్థించడమనేవి ఆరాధనను సూచిస్తున్నాయి. [14]అపొ. 20:7లోని సూచనలను చూడు. [15]43వ వచనంలో క్రొత్త పేరా ప్రారంభమై, 47వ వచనంవరకు కొనసాగింది. [16]**KJV**లో ''భయం'' అని అక్షరార్థంగా తర్జుమాచేయబడింది. కాని, గొప్ప మర్యాదతోకూడినది, భక్తి భావనతోకూడినది, -అనేది అసలు సందేశం. [17]ఈ సమయంవరకు అపొస్తలులకు తప్ప వేరెవ్వరికి అద్భుత శక్తులున్నట్టులేదు. అపొస్తలులవలనే ఆ కార్యాలు చేయబడ్డాయి. [18]2:22లోని చర్చను చూడు. [19]రోగులను బాగుచేయడం (3, 5 అధ్యాయాలు), దయ్యాలను వెళ్లగొట్టడం (5:16); మృతులను సహితం లేపడం (9:36-41). [20]గతంలో అలాటి అనేక ప్రయత్నాలు జరిగాయి, అన్నీ విఫలమయ్యాయ్.

[21]**KJV** భూతకాలాన్ని 45వ వచనంలో చూపి, ఆ భావాన్ని అమలులో ఉన్నట్టు చూపుతుందికాని, ఆది భాషలో (aorist) భూతకాలంలేదు. [22]''ఆరంభమైనది'' అని **NASB**లో చెప్పబడిన పదప్రయోగం ఆది భాషలో లేదు. అది తర్జుమాదారులు సూచించిందే. అయితే సందర్భానికి అది తగినదని నేను భావిస్తున్నాను. [23]బర్నబాపొందిన గుర్తింపు ఒకవేళ వారుకూడా పొందగోరి అలా జరిగించారేమో (4:36-37). [24]అది, ఒక యవ్వనస్థుడు, ఎదుర్కొన్న ఒక ప్రత్యేకమైన సవ్వాలేగాని, అది క్రీస్తు శిష్యులందరు అనుసరించడానికి ఏర్పాటైన సవ్వాలు ఎన్నటికినీ కాదు, ఆస్తులను అమ్మి తనకు యిమ్మని యేసు ఎన్నడూకోరలేదు. వాటిని అమ్మి పేదలకిమ్మని ఆయన చెప్పినమాట వాస్తవమే (లుకా 18:18-25). [25](అందరు కాకపోయినా) క్రొత్తగా క్రైస్తవులైన వారు యెరూషలేములో నిలిచిపోయారు.

ఎందువలనంటే, అపొ. 8:1-4వరకు, అంటే - సౌలు సంఘాన్ని హింసించినంతవరకు సంఘం వెలుపలికి దాటి విస్తరించినట్టులేదు. [26]అటుపిమ్మట - అవసరతలోనున్నది రెండు గుంపులవారే, సంఘంలో ఉన్నట్టు ప్రస్తావించబడింది: వాక్యపరిచర్యకును, ప్రార్థనకును తమ్మునుతాము అప్పగించుకొన్నారు, వారికి సొంతమైన డబ్బు ఏమీలేదు (అపొ. 3:6), రెండవది - విధవరాండ్రు (అపొ. 6:1). ఇతరులుకూడా అక్కరలోనున్నట్టు మనం భావింపవచ్చు (అపొ. 11:29) [27]లేఖనభాగంలో కన్పించేది - ''అవసరత''గాని, కోర్కెకాదు. సహోదరునికి అవసరమైన (ప్రాథమిక అవసరతలను - హద్దుల్లో) వాటిని తీర్చే బాధ్యత నాకు ఉంది. తాను కోరినదంతా యియ్యవలసిన బాధ్యత నాకు లేదు.[28]వర్తించే మరొక లేఖనబాగం గలతీ 6:10 ''... సమయము దొరికినకొలది అందరియెడలను, విశేషముగా విశ్వాసగృహమునకు చేరిన వారియెడలను మేలు చేయుదము. [29]అపొ. 2:44-45లో గుప్తమై, 1 యోహాను 3:17లో తెలియపరచిన దానిలో ఒక ప్రత్యేకమైన యోగ్యత అవసరం-2థెస్స. 3:10పోల్చిచూడు. [30]లూకా యిచ్చే అనేక రిఫరెన్సుల్లో - ఆది సంఘంయొక్క ఏక మనస్సును గూర్చినది - ఇది ఒకటి - ఇలాటి స్వభావాన్ని మనమందరం అలవరచుకోవాలి.

[31]ఆది సంఘం వివిధాలైన స్థలాల్లో అంటే - (దేవాలయం వంటి) బహిరంగకూడిక స్థలాల్లోను, వ్యక్తుల గృహాల్లోను (రోమా. 16:5; 1 కొరింథీ. 16:19; కొలస్సీ. 4:15; ఫిలోమోను 2). మనకు తెలిసినంతవరకు, సంఘాలు కూడి ఆరాధించుకొనడానికి కూడే కట్టడాలు కట్టడానికి చాలా సంవత్సరాలు పట్టింది. ''కూడిక కట్టడం'' ఒక విలువైన సాధనమైయుండవచ్చుగాని, అది లేకుండా ప్రభువుపని జరుగదని మనం ఎన్నడూ తలంచకూడదు. [32]**KJV**లో **meat** అనే పదం ఉపయోగింపబడిందిగాని, ''తినదగిన జంతు మాంసమని'' దాని భావంకాదు, ఇంగ్లీషులో **"meat''** అనే పదానికి అర్థం - మామూలు భోజనం అని. **KJV** భాషను నవీనంచేసే **NKJV**లో - ''ఆహారం'' అని ఉంది. [33]''నిష్కపటమైన హృదయముతో'' - అనే పదానికి గ్రీకు పద అర్థం - ''ఏకమనస్సుతో'' లేక ''నమ్రతగల'' అని. [34]వారం మధ్య కూడికను గురించి బైబిలు ఏమి చెప్పలేదుగాని, ఆది క్రైస్తవులు కూడగలిగినప్పుడెల్లా వారు కూడారు - కేవలం వారంలో మొదటి దినాన మాత్రమేకాదు. (దేవునిచే ఆజ్ఞాపింపబడిన) ప్రభువు దినపు కూడిక మాత్రమేగాకుండ, స్థానిక సంఘపు నాయకత్వానికి యితర సమయాల్లో కూడికలు ఏర్పాటుచేసే బాధ్యత ఉంది - సభ్యులయొక్క ఆత్మసంబంధమైన అవసరతలను తీర్చడానికి. [35]యూదులలోనుండి వచ్చిన ఆది క్రైస్తవులు, దేవాలయంలో యూదుల ఆరాధనను కొనసాగించారని అనేకమంది వ్యాఖ్యానకర్తలు అంటారు - అంటే 70లో దేవాలయం నాశనం చేయబడేవరకు. క్రైస్తవయుగానికి సంబంధించిన దైవసంకల్పం వెంటనే బయలుపరచబడలేదన్న మాట వాస్తవమే! అయితే 42లో క్రైస్తవులు ఎలా ఆరాధించాలో తొలి సంగతులు తెలియజేయబడ్డాయి. 47వచనంలో ''దేవుని స్తుతించుచు'' అనేది వారెక్కడున్నా (దేవాలయంలోగాని, ఇండ్లవద్దగాని) జరిగించిన కార్యం. యూదులకు స్తుతించడం అనే దానికి హద్దులు లేవు. ''వారందరు ఏకమనస్కులై సొలొమోను మంటపంలో'' ఉన్నారని చెప్పబడింది (అపొ. 5:12). సొలొమోను మంటపం అన్యుల ఆవరణంలోనిది. యూదుల ఆరాధన జరిగేస్థలం యిదికాదు. [36]ఇక్కడ ''రొట్టె విరచుట'' అనేది ప్రతిదినం జరిగినట్టు చెప్పబడింది, ప్రభురాత్రి భోజనం వారంలో మొదటి దినాన మాత్రమే జరిగేది గనుక, ఇక్కడ ఆ పదప్రయోగం మామూలు భోజనాన్ని గూర్చి చెప్పినదైయుండాలి. కలిసి భోజనం చేయడమనేది క్రైస్తవ సహవాసాన్ని తెలియజేసే ప్రాముఖ్యమైన విధానం. ఈ సహవాస భోజనాలను - ''ప్రేమ విందులు''అని అన్నారు (యూదా 12). [37]కేవలం సంఖ్యలో ''అభివృద్ధి''చెందడం అనేది - దేవుడు ఆనందించేదికాదు. దేవుడు ఆనందించే అభివృద్ధి, సత్యాన్ని రాజీచేసేదైయుండదు. సంఖ్యలోను, ఆత్మసంబంధంగాను మన వృద్ధిని దేవుడు కోరుచున్న మాట వాస్తవమేగాని, దేవునికి నమ్మకత్వమనేది - సంఖ్య పెరిగే దానికిముందు ఉండాలి. క్యాన్సర్ పుండుకూడా ఎదుగుదలే; అది అనారోగ్యమైనది, ప్రాణానికి ఆపద తెచ్చే ఎదుగుదల.

# సంఘ - రాజ్యంయొక్క స్థాపన

సంఘరాజ్యం - ఏర్పాటులో ఉంది: నిత్యత్వమంతటిలో, దేవునియొక్క సంకల్పంలో - ఆయన ఉద్దేశాల్లో, సంఘ - రాజ్యం ఉంది (ఎఫెసీ. 3:10-11ను చూడు). అది వాగ్దానంలో ఉంది: పాత నిబంధన అంతటిలో, సంఘ - రాజ్యం ప్రవచనంలోను, వాగ్దానంలోను ఉంది. ''అంత్య దినములలో ... యెహోవా మందిరపర్వతము ... స్థిరపరచ బడుతుందనీ, యెరూషలేమునుండి యెహోవావాక్కు బయలువెళ్లుతుందని యెషయా చెప్పాడు (యెషయా 2:2-3; 1 తిమోతి 3:15లో దేవుని మందిరం-ఆయన సంఘమేనని గుర్తింపబడింది). రోమా సామ్రాజ్య కాలంలో దేవుని రాజ్యం స్థాపించబడు తుందని దానియేలు ప్రవచించాడు (దాని. 2:44).

**అది సిద్ధపాటులో ఉంది:** రోమాసామ్రాజ్యకాలంలో, క్రీస్తు తన పరిచర్యను ప్రారంబించారు. ఆ దినాల్లో సంఘరాజ్యం సిద్ధపాటులో ఉంది. ప్రభువైన యేసు, యోహానులు రాజ్యం ''సమీపించిందని'' ప్రకటించారు (మత్తయి 4:17; 3:1-2). రాజ్యము ఆత్మసంబంధమైన సంస్థయని ప్రభువు సూచించారు (యోహాను 18:36). మత్తయి 16:18-19ల్లో - ''రాజ్యము'', ''సంఘము'' - పర్యాయపదాలుగా ఉపయోగింపబడ్డాయి.

తన రాజ్యము ''బలముతో'' వచ్చునని యేసు చెప్పారు (మార్కు 9:1). ఆయన పునరుత్థానుడైన తరువాత, పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు వారిమీదికి శక్తివచ్చునని, యెరూషలేము మొదలుకొని తన అపొస్తలులు ఆయనకు సాక్షులైయుంటారని - యేసు వారికి తెలిపారు (అపొ. 1:6-8). శక్తి వచ్చేవరకు వారు యెరూషలేములో వేచియుండాలి; అప్పుడు, ''యెరూషలేము మొదలుకొని'' - సమస్త జనములలో ఆయన పేరట పాపక్షమాపణకై మారుమనస్సు ప్రకటింపబడాలని ఆయన తెలిపారు (లూకా 24:45-49).

**అది శక్తితో ఉనికిలో ఉంది:** ప్రభువైన యేసుయొక్క మరణం, సమాధి, పునరుత్థానాల తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినాన పరిశుద్ధాత్మ వచ్చాడు (అపొ. 2:1-4). అలాగున శక్తి వచ్చింది; దానితో రాజ్యం వచ్చింది-సంఘం స్థాపించబడింది.

యెషయాయు, ప్రభువైన యేసును ప్రవచించినట్టే, సువార్త ప్రకటన యెరూషలేములో ప్రారంభింపబడింది (అపొ. 2:29-38). నమ్మి, మారుమనస్సుపొంది, బాప్తిస్మం పొందిన జనులు - సంఘరాజ్యంలో చేర్చబడ్డారు (అపొ. 2:41, 47; KJV). ఆ సమయంనుండి, సంఘరాజ్యం ఉనికి కలిగియున్నట్టే మాట్లాడబడింది (అపొ. 5:11; 8:1, 3; కొలస్సీ. 1:13; హెబ్రీ. 12:28; ప్రకటన 1:6).

నేడు క్రీస్తు పరలోకమందుండి తన రాజ్యాన్ని పాలిస్తున్నారు. కాలాంతంలో ఆయన రెండవమారు ప్రత్యక్షమయ్యేవరకు ఆయన రాజ్యపాలన చేస్తూనే ఉంటారు (1 కొరింథీ. 15:24-27). అప్పుడు ఆయన నమ్మకమైన తన శిష్యులను పరలోకానికి కొనిపోతారు (యోహాను 14:1-3).

క్రీస్తుయొక్క సంఘరాజ్యంలో నీవు ఉన్నావా?